

0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 264 విశాఖపట్నం, 06 ఆగస్టు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా సంబరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆడుదాం ఆంధ్రా కింద గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హ్యాండ్లూమ్ డే, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జేకేసి , ఆడుదాం ఆంధ్రా లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. హౌసింగ్ కార్యక్రమం కింద స్టేజ్ కన్వర్షన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. నా నెల - నా దేశం ("మేరి మిట్టి, మేరా దేశ్") ప్రచారం మన సాంస్కృతిక మూలాలను మరియు జాతీయ గుర్తింపును కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయి లో ప్రజా ప్రతినిధులతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసిన చోట సోప్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఫైనల్ ఆర్ వోఆర్ కింద తహశీల్దార్, జేసీ లాగిన్ లో పెండింగ్ ఉన్న వాటిని సత్వర పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు దిశా నిర్దేశం చేసి ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద యూనిట్స్ గ్రౌండ్ చేసిన వివరాలు ఆన్లైన్ వెబ్సైట్ లో అప్లోడ్

(మిగతా 7లో)

## ప్రధాని మోదీ సరికొత్త రికార్డ్.. 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ

భారతదేశంలోని రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేయబడతాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోయిన తర్వాత ఈ రైల్వేస్టేషన్లు ప్రపంచ స్థాయికి చేరుకోనున్నాయి. ఇందులో 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో 55, బీహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్, తెలంగాణలో..

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను స్మార్ట్ రైల్వే స్టేషన్‌లు మార్చబోతోంది. రైల్వే స్టేషన్లను పునర్నిర్మించడమే కాకుండా ఆధునీకరించనున్నారు. ఈ రైల్వే స్టేషన్లు స్మార్ట్ సిటీలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండనున్నాయి. సరిపోతాయి. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ఈ పెద్ద బహుమతిని అందించనున్నారు . ఆగస్టు 6న దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లు పునరాభివృద్ధి చెందుతాయి. ప్రధాని మోదీ దీనికి శంకుస్థాపన చేస్తారు. భారతదేశంలోని రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేయబడతాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోయిన తర్వాత



ఈ రైల్వేస్టేషన్లు ప్రపంచ స్థాయికి చేరుకోనున్నాయి.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం..**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశంలోని 508 రైల్వే స్టేషన్లు రూపాంతరం చెందనున్నాయి. అలాంటి రైల్వే స్టేషన్లను ఎంపిక చేసిన కేంద్రం వాటిని ఆధునీకరించే పనులు చేపట్టింది. ఆగస్టు 6న ప్రధాని నరేంద్ర మోదీ ఆ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో దేశంలోని మొత్తం 1309 రైల్వే స్టేషన్ల రూపు రేఖలు అద్భుతంగా మారనున్నాయి.

**ఎంత ఖర్చు అవుతుంది?..**

తొలిదశలో 508 రైల్వే స్టేషన్లను

(మిగతా 7లో)

## మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం

మహమ్మారి సృష్టించిన కల్లోలం నుంచి పూర్తిగా బయటపడ్డాం అని అనుకుంటున్న సమయంలో మరో వేరియంటే చాపకింద నీరులా వచ్చేస్తుంది. ఇంకా నేను ఉన్నానంటూ..మరో కొత్త వేరియంట్ రూపంలో భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఆ మహమ్మారి మొదలైన సమయంలో ఎదుర్కొన్న కష్టాలు అంత ఈజీగా మర్చిపోలేం. అందర్నీ ఇంట్లో బందీలుగా చేసింది. ఇప్పుడూ మళ్లీ మరో రూపంలో ఆ మహమ్మారి విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూహెచ్ఓ సైతం అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని గట్టి హెచ్చరికలు



జారీ చేసింది. ఏంటీ కొత్త వేరియంటే..ఎక్కడ వ్యాపించింది?

ఇంతవరకు కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ గురించి, దాని తాలుకా కేసులు చూశాం. ఇప్పుడు అది ఒమిక్రాన్ నుంచి మరో కొత్త వేరియంట్ 'ఈజీ.5.1'గా రూపాంతరం చెంది యూకేలో వేగంగా విజృంభిచడం ప్రారంభించింది. యూకేలో కరోనా కొత్త వేరియంట్ 'ఎరిస్' అనే పేరుతో రూపాంతరం చెంది వేగంగా వ్యాపిస్తోందని ఇంగ్లాండ్‌లోని హెల్త్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి దేశంలో దాదాపు 14.6% కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారికి సంబంధించి..ఇప్పటి వరకు గుర్తించిన ఏడు కొత్త వేరియంట్‌లలో ఇది ఒకటని

(మిగతా 7లో)

## టీటీడీ నూతన చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నూతన చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్నటువంటి వైవీ సుబ్బారెడ్డి పదవీ కాలం మరో వారం రోజుల్లో ముగియనుండటంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సుబ్బారెడ్డి స్థానంలో భూమన కరుణాకర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. అయితే టీటీడీ చైర్మన్ పదవి రేసులో మొదట్నుంచి ముగ్గురు పేర్లు గట్టిగా వినిపించినప్పటికి చివరకు కీలక పదవి



భూమన కరుణాకర్‌రెడ్డిని వరించింది. భూమన గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీటీడీ చైర్మన్‌గా పని చేశారు.

(మిగతా 7లో)

## యూపీఎస్సీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఆదివారం నిర్వహించబోయే యూపీఎస్సీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూపీఎస్సీ జాయింట్ సెక్రటరీ ముఖేష్ లాల్ తెలిపారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్ష నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం గం 10.00 నుంచి 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటలు వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో మొత్తం 5 కేంద్రాలలో 1869 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి, అండర్ సెక్రెటరీ ఆర్కే దీక్షిత్, లోకల్ ఇన్స్ పెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించండి

**విజయనగరం:** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే ద్వారా భూ యజమానులకు భూమి పై శాశ్వత హక్కుతో పాటు, రక్షణ కూడా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ మేరకు ప్రణాళిక అధికారులకు, సచివాలయ కార్యదర్శులకు, వి.ఆర్.ఓ లకు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన రీసర్వే ప్రయోజనాలు, ఆవశ్యకత గూర్చి సోదాహరణగా వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, అపోహలు వంటి విషయాలపై కార్యదర్శుల నుండి అడిగి తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను చూపారు. అనంతరం ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షణ ద్వారా భూ యజమానులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నదని అన్నారు. భవిష్యత్తు తరాలలో భూ తగాదాలు లేకుండా పూర్తి రక్షణ గా ఉంచడమే



జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణ పథకం ఉద్దేశ్యమని అన్నారు. ఇప్పటివరకు 123 పురపాలక సంఘాలలో 96 పురపాలక సంఘాలలో డ్రోన్ సర్వే పూర్తయిందని అన్నారు. వీటిలో 56 పురపాలక సంఘాలలో అనుసంధానిత మ్యాపులు కూడా సిద్ధమైనట్లు చెప్పారు.త్వరలోనే శతశాతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెను వెంటనే పరిష్కరించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.భవన నిర్మాణ అనుమతులు కోరినప్పుడు గాని, ఇంటి కొళాయిలు అవసరమైనప్పుడు గాని ఆస్తి యొక్క వివరాలు పురపాలక సంఘానికి అవసరమవుతాయని, కానీ పూర్తిస్థాయిలో భూమి యొక్క రికార్డులు సంస్థలో ఉండవని, దీంతో రీ సర్వే పట్టడం ద్వారా పూర్తిస్థాయి వివరాలు అందుబాటులోకి వస్తాయని, పాలనాపరంగా కూడా సులభతరమైన రీతిలో ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామ కంఠం లో ఉన్న వివరాలను, మ్యాపింగ్ చేసిన వివరాలను, భూ యజమాని వద్ద గల వివరాలను సమగ్ర పరిశీలన జరిపిన అనంతరం హక్కు పత్రాలను అందివ్వడం జరుగుతుందన్నారు. రెవెన్యూ విభాగం వలే అర్బన్ ప్రాంతంలో కూడా హక్కు పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జరిగిన రీసర్వే పై అడ్మిన్ మరియు ప్రణాళికా కార్యదర్శులు, విఆర్వోల ద్వారా వివరాలను సేకరించి సమగ్ర అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సర్వే ప్రత్యేక అధికారి సుబ్బారావు, అడిషనల్ డిటిసిపి ప్రభాకర్

(మిగతా 7లో)

## తల్లిని వేధిస్తున్నాడని బాబాయిని చంపిన అబ్బాయి- లొంగుబాటు



అల్లూరి జిల్లా, ఆగస్టు 5: ఆ గిరిజనుడు ఒక్కసారిగా కనిపించడం మానేశాడు. ఎక్కడి కెళ్ళాడో.. ఏమయ్యాడో అని అంతా అనుకుంటున్నారు. అంతలోనే ఆ వార్త విని అంతా గుండెలు పట్టుకున్నారు. శవంగా మారి మట్టిలో ఉన్నాడన్న సంగతి తెలిసి అంతా అవాక్కయ్యారు. హత్య చేసాక తనే భయపడి వెళ్లి లొంగిపోవడంతో అసలు విషయం తెలిసి అంతా కంగుతిన్నారు. సొంత చిన్నాన్ననే కొడుకు కాటికి పంపేసాడు. ఎందుకంటే..? అల్లూరి జిల్లాలో ఈ దారుణం జరిగింది.. సాకేరి బాలరాజు అనే వ్యక్తి ని హత్య చేశాడు కొడుకు వరసైనా లోవరాజు. హత్య చేసి బాబాయి మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు నిందితుడు. చింతపల్లి మండలం బూసులుకోట గ్రామంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే.. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ బుసలకోట గ్రామనికి చెందిన సాకేరి బాలరాజు నివాసముంటున్నాడు. సాకేర్ బాలరాజు అన్న కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. బాలరాజు భార్య కూడా కొంతకాలం క్రితం మృతి చెందింది. దీంతో తన సొంత అన్న భార్య అయిన వదినతో సన్నిహితం పెంచుకున్నాడు బాలరాజు. అధికాస్తా వివాహేతర సంబంధనికి దారితిసింది. అంతా కలిసే ఉంటున్నారు. బాలరాజు తన సొంత వదినతో సహజీవనం చేయడం, మద్యం సేవించి ఆమెను తరచూ తిడుతూ కొడుతూ ఉండేవాడు. హింసించేవాడు. ఆమె కొడుకు లోవరాజు కూడా బాలరాజు హింసించేవాడు.

ఇదిలా సాగుతుండగానే ఈ నెల 2వ తేదీన బుసలు కోట గ్రామం శివారులో లోవరాజు, అతని తల్లితో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా బాలరాజు అక్కడకు వెళ్లాడు. బాలరాజు కూడా ఒక పొలం ఉంది. ఆ పొలంలోని ఆకుమడిని లోవరాజుకు చెందిన పశువులు మేసాయి. అందుకు బాలరాజు కోపంతో.. మద్యం మత్తు లో అక్కడకు వెళ్లాడు. పెట్టడం ప్రారంభించాడు.. లోవరాజు సముదాయించిన అతనిపైన చేయి చేసుకున్నాడు. అంతేకాదు.. లోవరాజు తల్లిపై బాలరాజు చేయి చేసుకున్నాడు. తల్లి, కుమారులను

(మిగతా 7లో)

## పర్యాటకులను ఆకర్షించేందుకు బీచ్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న సముద్ర తీర ప్రాంతాలను పర్యావరణ పరిరక్షించడంతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా తీర్చి దిద్దాలని డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ప్రజా ప్రతినిధులు టూరిజం అధికారులు మరియు వివిద హోటల్ యాజమాన్యలతో బీచ్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, వివిద యాజమాన్యాల సూచనలను , సలహాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 17 బీచ్ లు పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయని, మరో 15 బీచ్ లను అభివృద్ధి చేసేందుకు గుర్తించడం జరిగిందన్నారు. అందులో భాగంగా సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధికి చేపట్టవలసిన మౌళిక సదుపాయాలు అభివృద్ధిపై సమీక్షించారు. పర్యాటకులకు సముద్ర తీర ప్రాంతం కేవలం అహ్లాదాన్ని అందించడమే కాకుండా పర్యాటకులకు వినోదం, బోటింగ్ మరియు సాహస జలక్రీడలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలంటే పర్యాటకులకు కనీస సదుపాయాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్ మెంట్ ఆథారిటీ(%ఛ్ఞూఞపీూ%) అనుమతులు తీసుకోవలసి ఉందన్నారు.



శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీచ్ లు అభివృద్ధికి స్థానికి ప్రజల సహకాకరంతో అభివృద్ధి చేయవలసి ఉంటుందని, తద్వారా స్థానికులకు జీవనోపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో అవసరమైన మొబైల్ టాయిలెట్స్, మంచినీటి సదుపాయం, షెడ్లను ఏర్పాటు చేస్తే పర్యాటకులు మరింత ఆకర్షితులవుతారన్నారు. టూరిజం సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలని ఆధ్యాత్మిక టూరిజం, ఎడ్వంచర్ టూరిజం, బీచ్ టూరిజంలను ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ టూరిజంలో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయడంతో పాటు

(మిగతా 7లో)

## ల్యాప్‌టాప్, మొబైల్ చూసీ చూసీ కళ్లు బరువెక్కి నొప్పెడుతున్నాయా?



ఇప్పుడు నడిచేదంతా డిజిటల్ యుగం. ఫోన్ స్క్రీన్ చూడనిదే రోజు గడవడం లేదు. ల్యాప్‌టాప్ చూడనిదే పని సాగడం లేదు. కొందరు పని మధ్యలో వాటితో గడిపితే మరికొందరు పనిగట్టుకుని వాటితో గడుపుతుంటారు, ఇంకొందరు వాటితోనే పని చేస్తుంటారు. ఎలా అయినా డిజిటల్ స్క్రీన్ లను అదే పనిగా చూడటం వల్ల కళ్లు బరువెక్కి, నొప్పి పెడుతుంటాయి. కళ్ల వెనక లాగినట్లుగా కనిపిస్తుంది.

డిజిటల్ స్క్రీన్‌ల నుంచి వెలువడే బ్లూ లైట్ తీవ్రత పెరిగే కొద్దీ కళ్లపై ప్రభావం కూడా పెరుగుతూ ఉంటుంది. కొంత మంది ల్యాప్‌టాప్‌లు వాడే వారు యాంటీ గ్లేర్, బ్లూ కట్ కళ్లద్దాలు వాడుతుంటారు. అయినా పెద్దగా ప్రయోజనం ఉండదు. మీక్కూడా డిజిటల్ స్క్రీన్‌లు చూసీ చూసీ కళ్లు బరువెక్కి నొప్పెడుతుంటే ఈ చిట్కాలు పాటించి ఉపశమనం పొందండి.

**ఐస్ క్యూబ్స్:** కళ్లపై ఒత్తిడి పడటం వల్ల కళ్ల నొప్పి, మంట వంటి ఇతర కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే ఈ చిట్కా చక్కగా పని చేస్తుంది. ఏం చేయాలంటే ఐస్ క్యూబ్స్ ను తీసుకుని కనురెప్పలపై పెట్టి సున్నితంగా, నిదానంగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల కంటి నొప్పి క్రమంగా తగ్గుతుంది. మంట తగ్గుముఖం పడుతుంది. కళ్లు బరువెక్కినట్లు కావడం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**కంటి వ్యాయామం:** వ్యాయామం చేయడం వల్ల శరీరం ఎలాగైతే ఆరోగ్యంగా ఉంటుందో కంటి వ్యాయామాలు చేయడం వల్ల కళ్లు కూడా అలాగే ఆరోగ్యంగా ఉంటాయ. రకరకాల కంటి సమస్యలతో బాధపడే వారు కంటి వ్యాయామాలు చేయడం ద్వారా వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు. కళ్లను గుండ్రంగా తిప్పడం, అటు ఇటు చూడటం, అరచేతిని కంటిపై ఉంచి సున్నితంగా వృత్తాకారంలో కదపడం వంటివి చేయాలి.

**చల్లని పాలు, రోజ్ వాటర్:** చల్లని పాలు లేదా ఫ్రిజ్ నుంచి తీసిన రోజ్ వాటర్ లో కాటన్ బాల్స్ ముంచి వాటితో కంటిపై సున్నితంగా, నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా కాసేపు చేస్తే మంచి ఉపశమనం లభిస్తుంది.

# ఏం తిన్నా సరిగ్గా జీర్ణం కావడం లేదా?



మలబద్ధకం అత్యంత సాధారణ మరియు సాధారణ జీర్ణశయాంతర సమస్యలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా ఇది శీతాకాలంలో వివిధ వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం కొన్ని వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను మరియు ప్రేగు కదలికలను కష్టతరం చేస్తుంది. మలబద్ధకం సాధారణంగా వారానికి మూడు కంటే తక్కువ ప్రేగు కదలికలుగా వర్ణించబడింది. ఆరోగ్యకరమైన పెద్దలు శీతాకాలంలో మూడు లీటర్ల నీటిని తీసుకోవాలి, ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి వేడినీరు మరియు పండ్లు. సాధారణ ప్రేగు కదలికలకు సహాయపడే ఫైబర్ అధికంగా ఉండే పండ్లను తీసుకోండి.

ఇది స్థూలంగా అనిపించినప్పటికీ, ప్రతి రోజూ మీ బల్లల యొక్క ఫ్రీక్వెన్సీ, రంగు మరియు స్థిరత్వం గురించి మీరు తెలుసుకోవడం ముఖ్యం. ఇది మీ ప్రస్తుత ఆరోగ్యానికి సూచిక. ఈ కథనంలో మీరు శీతాకాలంలో మలబద్ధకం నుండి బయటపడటానికి సహాయపడే కొన్ని సాధారణ ఇంటి నివారణలను కనుగొంటారు.

**మలబద్ధకం సమస్య**

ప్రపంచవ్యాప్తంగా, 10% నుండి 20% మంది పెద్దలు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో మలబద్ధకంతో బాధపడుతున్నారు. దీర్ఘకాలిక మలబద్ధకం మీ ఆరోగ్యానికి ఎర్రటి జెండా. మీ పెద్దప్రేగు అన్ని విష వ్యర్థాలను తొలగించకపోతే, చెడు చర్మం, హేమోరాయిడ్లు, పగుళ్లు, బరువు తగ్గలేకపోవడం మరియు విపరీతమైన ఆహార అసహనం వంటి అనేక రకాల జీవనశైలి మరియు ఆరోగ్య పరిస్థితులకు ఇది మిమ్మల్ని హాని చేస్తుంది.

**కారకాలు ఏమిటి?**

ఈ వ్యాధి 65 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలలో 26% మరియు పురుషులలో 16% మందిని ప్రభావితం చేస్తుంది. ఈ సంఖ్య 84 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలలో 34% మరియు పురుషులలో 26%కి పెరిగింది. నిశ్చల జీవనశైలి, ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం, టీ లేదా కాఫీ ఎక్కువగా తాగడం, డీహైడ్రేషన్, అధిక యాంటాసిడ్లు, ఐరన్ మరియు కాల్షియం సప్లిమెంట్లు మరియు సరిగా నిర్వహించని ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. మరియు నిద్రలేమి లేదా నిద్ర సమస్యలను కూడా కలిగిస్తుంది.

**ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం**

అయితే, చలికాలంలో మీ నీరు తీసుకోవడం తక్కువగా ఉన్నప్పుడు, మీరు జీర్ణ సమస్యలు మరియు మలబద్ధకం ఎదుర్కొంటారు. సరైన చికిత్స లేకుండా, మలబద్ధకం అనేక అంతర్లీన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. జీవితానికి అత్యంత ముఖ్యమైన పోషకాలలో ఒకటి నీరు మరియు ఫైబర్. తృణధాన్యాలు, పండ్లు మరియు నారింజ, జామ, ద్రాక్షపండు మరియు ఓట్స్ వంటి సీజనల్ వెజిటేబుల్స్ వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం మలబద్ధకాన్ని నివారించడానికి గొప్ప మార్గం.

**ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు:** ఫైబర్-రిచ్ డైట్ మీ మలంలో ఎక్కువ భాగం దోహదం చేస్తుంది మరియు పెద్దప్రేగును శుభ్రపరచడంలో సహాయపడే సహజ మార్గంగా కూడా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ తీసుకోవడం పెంచేటప్పుడు నీటి తీసుకోవడం పెంచండి. ప్రతి ఉదయం ఒక లీటరు నీరు మలబద్ధకానికి సహజమైన మరియు సమర్థవంతమైన నివారణ. ఫైబర్-రిచ్ ఫుడ్స్ తినడం మరియు తగినంత నీరు త్రాగడమే కాకుండా, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి.

**మలబద్ధకం కోసం ఇంటి నివారణలు :** మలబద్ధకం ప్రాధాన్యతగా పరిగణించాలి. చికిత్స చేయకుండా వదిలేస్తే, మలబద్ధకం మీ ప్రేగులు మరియు పురీషనాళంలో అయస్కాంతాన్ని కలిగిస్తుంది. ఇది నిర్జలీ కరణానికి కారణమవుతుంది, మీ ప్రేగులను అడ్డుకుంటుంది మరియు ఔషధాన్ని గ్రహించే మీ శరీరం యొక్క సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

**స్కెలియం ఊక:** సైలియం పొట్టు, ఇసాబ్గోల్ అని కూడా పిలుస్తారు, ఇది సహజమైన భేదిమందుగా పనిచేస్తూ బరువు తగ్గడాన్ని ప్రోత్సహించే ఆహారపు ఫైబర్. 2 నుండి 3 టీస్పూన్ల సైలియం పొట్టు లేదా ఇసాబ్గోల్ కలిపి ఒక గ్లాసు నీరు త్రాగడం మలబద్ధకం కోసం ఒక అద్భుతమైన హోమ్ రెమెడీ.

**త్రిఫల :** త్రిఫల ఉపయోగం శరీరం నుండి అదనపు వాత, పిత్త మరియు కఫాలను సమర్థవంతంగా తొలగిస్తుంది, శరీరాన్ని సమతుల్య స్థితికి పునరుద్ధరిస్తుంది. మరుసటి రోజు ఉదయం మీ పెద్దప్రేగు శుభ్రపరచడానికి పడుకునే ముందు 1 టేబుల్ స్పూన్ త్రిఫల పొడిని నీటితో కలపండి.

**నల్ల ద్రాక్ష లేదా ప్రూనే:** నల్ల ద్రాక్ష లేదా ప్రూనేలో కరగని ఫైబర్ ఉంటుందని నమ్ముతారు. ఇది మలానికి పెద్ద మొత్తంలో దోహదం చేస్తుంది మరియు ప్రేగులు సాధారణంగా పనిచేయడానికి సహాయపడుతుంది. పడుకునే ముందు, నాలుగు నుండి ఐదు నానబెట్టిన ప్రూనే లేదా రెండు టీస్పూన్ల నల్ల ఎండుద్రాక్షను గోరువెచ్చని నీటిలో కలిపి తినండి.

**అజ్వైన్ :** అజ్వైన్ మసాలా గ్యాస్ట్రిక్ స్రావాన్ని ప్రేరేపిస్తుంది, ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు కడుపులో ఆహారాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. నీటిలో నానబెట్టిన 1/2 టీస్పూన్ అజ్వైన్ గింజలను తాగాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

**ఆముదము :** మలబద్ధకం చికిత్సలో ఆముదం ఒక అద్భుతమైన భేదిమందు అని నిరూపించబడింది. ఆముదంలో రిసినోలిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మల వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. నిద్ర వేళకు ముందు ఒక టీస్పూన్ ఆముదం నూనెను తీసుకుంటే మార్గం సులభతరం అవుతుంది. అయితే, గర్భిణీ స్త్రీలు మరియు రుతుక్రమం ఉన్న స్త్రీలు దీనిని నివారించడం మంచిది.

**పచ్చి కొబ్బరి నూనె :** ఈ నూనెలో మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (MCFA\T) ఉన్నాయని ఆధారాలు సూచిస్తున్నాయి. అవి ప్రేగు కదలికలను ప్రేరేపిస్తాయి మరియు మలాన్ని మృదువుగా మారుస్తాయని నమ్ముతారు. మీడియం-చైన్ ట్రైగ్లిజరైడ్స్ (MCTలు)తో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (MCFAs) ఉంటాయి. మీ మార్గాన్ని ద్రవపదార్థం చేయడానికి పడుకునే ముందు ఒక టీస్పూన్ పచ్చి కొబ్బరి నూనెను తినాలని సిఫార్సు చేయబడింది.

ఈ ఆహారాలతో, మీరు నైతిక, నిజాయితీ, ప్రీమియం నాణ్యత మరియు రసాయన రహిత ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేస్తారని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యమైన విషయం అని నేను నమ్ముతున్నాను, తద్వారా మీ ఆరోగ్య లక్ష్యాలకు ఏదీ అడ్డుకాదు. అందు వల్ల, ఒక వ్యాధిని నివారించడం మాత్రమే కాకుండా, దానిని మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు మరియు నయం చేయవచ్చు.

# రోజుకి నాలుగు తింటే చాలు.. ఎన్నో ఆరోగ్య లాభాలో!



సాధారణంగా మనకు నట్స్ అనగానే గుర్తొచ్చేవి జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా వగైరా ఇలాంటివే కదా. కానీ ఇప్పుడు మనజీవన శైలికి తగ్గట్టుగా మార్కెట్లోకి రకరకాల డ్రై ఫ్రూట్స్, డ్రై నట్స్ వచ్చేశాయి. ఆఖరికి పుచ్చగింజల్ని కూడా ఎండబెట్టి, పొట్టుతీసి వాటర్ మిలాన్ సీడ్స్ అని అమ్మేస్తున్నారు. మనం కూడా ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారని వాటినే కొనుక్కుని తింటున్నాం. అదే నిజంగా పుచ్చకాయ తినేటపుడు పొరపాటున ఒక్క గింజను కొరికినా కంగారు పడిపోతాం. ఇప్పుడు అసలు విషయానికొస్తే డ్రైనట్స్ అన్నింటిలోకెల్లా మెకడమియా నట్స్ బలమైనవని నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల మెకడమియా నట్స్ లో 740 క్యాలరీల శక్తి ఉంటుందట. ఇది 100 గ్రాముల జీడిపప్పులో లభించేదానికంటే ఎక్కువ.

మెకడమియా నట్స్‌లో శరీరానికి మేలుచేసే కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడుతాయి.

మెకడమియా నట్స్‌లో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. గ్లైసమిక్ ఇండెక్స్ కలిగి ఉండే ఈ నట్స్‌ను షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా తినొచ్చు. నీరసం, బలహీనత తగ్గించి, శరీరానికి కావలసిన బలాన్నిస్తాయి.

మెకడమియా నట్స్ ఎక్కువ సమయం ఆకలి లేకుండా చేస్తుంది. ఫలితంగా చిరుతిళ్లు తినాలన్న కోరిక తగ్గి బరువు తగ్గుతారు.

గర్భిణులు, బాలింతలు, పిల్లలు కూడా ఈ నట్స్ ను రోజూ తినవచ్చు. అధిక రక్తపోటు, పక్షవాతం వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.

రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని కూడా ఈ నట్స్‌లో ఉండే పోషకాలు సంరక్షిస్తాయి.

మెకడమియా నట్స్ ను రోజుకు 4-5 మోతాదులో నానబెట్టినవి తినాలి. పచ్చివి తింటే కడుపునొప్పి రావొచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# నీళ్లు తాగకూడని 3 సందర్భాలు..



ఆరోగ్యం కోసం శరీరానికి ఆహారం, నిద్ర ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం. పైగా జీవక్రియల నిర్వహణలో నీరు ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో రోజుకు కనీసం 8 గ్లాసులు లేదా 2 లీటర్ల నీరు తాగాలని పోషకాహార, వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో నీరు అసలు తాగకూడదని, తాగితే పెను ప్రమాదం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. ఆ సందర్భాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజుకు కనీసం 2 లీటర్ల మంచినీళ్లు తాగడం తప్పనిసరి. అయితే 3 సందర్భాల్లో నీరుని తాగకూడదు.

**నిద్రపోయే ముందు:** నిపుణుల ప్రకారం నిద్రించే ముందు మంచినీరు తాగకూడదు. ఒక వేళ తాగిన పరిమితిగా తాగాలి తప్ప ఒకే పనిగా తాగేయకూడదు. అందుకు కారణం కూడా లేకపోలేదు. రాత్రి సమయంలో మూత్రపిండాల పనితీరు మందకొడిగా ఉంటుంది. ఈ సమయంలోనే శరీరంలో నీరు ఎక్కువగా ఉంటే దాని ప్రభావం ముఖం మీద వాపులుగా మారే అవకాశం ఉంది.

**వ్యాయమాలు:** వ్యాయామాలు చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ సమయంలో నీరు తాగితే ఒక్కసారిగా శరీర ఉష్ణోగ్రతల్లో మార్పులు వచ్చి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడే ప్రమాదం ఉంది. కనుక వ్యాయామాలు చేసిన 20, 25 నిముషాల వరకు నీళ్లు తాగకూడదు.

**ఆహార సమయం:** ఆహారం తీసుకునే అరగంట ముందు, తర్వాత కూడా మంచి నీళ్లు తాగకూడదు. అలా తాగితే శరీర జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. ఫలితంగా పేగుల పనితీరు కూడా మందగించి ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంది.

అలాగే శరీర అవసరానికి మించిన లేదా అతిగా నీరు తాగడం కూడా మంచిది కాదు. అతిగా నీరు తాగడం వల్ల కడుపు ఉబ్బరం, జీర్ణ సంబంధ వ్యాధులతో పాటు మూత్ర పిండాల పనితీరుపై కూడా చెడు ప్రభావం పడుతుంది.

# వర్షాకాలంలో పొరపాటున కూడా ఈ కూరగాయలు తినొద్దు.. ప్రమాదకరమైన పురుగు మెదడుకు చేరుతుంది..!



కొన్ని కూరగాయలు మాత్రం ఆరోగ్యంతో పాటు ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. అందుకే వీటిని జాగ్రత్తగా తినాల్సి ఉంటుంది. కారణం వీటిల్లో హానికరమైన, ప్రమాకరమైన టేప్ వార్మ్‌లు ఉండటమే. ఈ చిన్న పురుగులు ప్రాణాంకంగా ఉంటాయి. వీటి లార్వా వేడి నీటిలో కూడా జీవించగలదు. ఇవి కూరగాయలలో ఉండటం, వాటిని తినడం వలన రక్తం ద్వారా మెదడుకు చేరుతాయి.

కూరగాయలు తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరం అంటారు. అందుకే ప్రజలు కూడా సీజన్‌కు తగ్గట్లుగా రకరకాల కూరగాయలను తింటారు. అయితే, కొన్ని కూరగాయలు మాత్రం ఆరోగ్యంతో పాటు ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. అందుకే వీటిని జాగ్రత్తగా తినాల్సి ఉంటుంది. కారణం వీటిల్లో హానికరమైన, ప్రమాకరమైన టేప్‌వార్మ్‌లు ఉండటమే. ఈ చిన్న పురుగులు ప్రాణాంకంగా ఉంటాయి. వీటి లార్వా వేడి నీటిలో కూడా జీవించగలదు. ఇవి కూరగాయలలో ఉండటం, వాటిని తినడం వలన రక్తం ద్వారా మెదడుకు చేరుతాయి. తద్వారా అనేక వ్యాధులకు దారితీస్తాయి. అవి జీర్ణ వ్యవస్థకు కూడా చాలా ప్రమాదకరం. మరి ఈ పురుగులు ఏ కూరగాయల్లో ఉంటాయి.

**1. కాలీఫ్లవర్, క్యాబేజీ:** నివేదికల ప్రకారం పచ్చి కూరగాయలలో టేప్ వార్మ్‌లు ఉండవచ్చు. ఇవి మనిషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాలీఫ్లవర్, క్యాబేజీల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉంటాయి. చాలా చిన్నగా ఉండటం కారణంగా కళ్లకు కనిపించవు. కాలీఫ్లవర్ లోపల దాక్కుంటాయి. అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా ఇవి జీవిస్తాయి. ఈ పురుగులు రక్తం ద్వారా మెదడుకు చేరి లార్వాలను జమ చేయగలవు. ఈ కారణంగా మెదడు, కాలేయం, కండరాలలో ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి.

**2. వంకాయ:** వంకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. అయితే వంకాయలో కూడా టేప్‌వార్మ్ ఉంటుంది. ఇది చాలా ప్రమాదకరమైనది. ఈ పురుగులు ఎక్కువగా వంకాయ గింజల్లో ఉంటాయి. వాటిని తినడం ద్వారా అవి నేరుగా మెదడుకు చేరుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అందుకే వంకాయను బాగా ఉడికించిన తరువాతే తినాలి.

**3. క్యాప్సికమ్:** రుచిలో అసమానమైన క్యాప్సికమ్‌లలో కూడా టేప్‌వార్మ్‌లు ఉంటాయి. ఈ సూక్ష్మజీవులు క్యాప్సికమ్‌లోనే లార్వాలను విడుదల చేస్తాయి. దీన్ని తిన్నప్పుడు రక్తం ద్వారా మెదడుకు చేరి అనారోగ్యానికి గురిచేస్తుంది. అందుకే క్యాప్సికమ్‌ను కూడా బాగా ఉడికించాలి.

**4. దోసకాయ:** దొండకాయలో కూడా టేప్‌వార్మ్‌లు ఉంటాయి. వీటిల్లో కూడా లార్వా ఉంది. వీటిని బాగా ఉడికించిన తరువాత తినాలి. లేదంటే ఇందులో గింజలు తీసేసి తినాలి.

**5. దొండకాయ:** టేప్‌వార్మ్‌లు దొండకాయలోనూ ఉంటాయి. దొండకాయల్లో రకాలు కూడా ఉంటాయి. పెద్ద సైజు కాయల్లో ఎక్కువ టేప్‌వార్మ్ ఉండే అవకాశం ఉంది. అందుకే వీటిని తినేముందు బాగా ఉడికించాల్సిన అవసరం ఉంది.

**6. కోలోకాసియా ఆకులు:** చాలా మంది ప్రజలు ఈ ఆకులను కూరగా వండుకుని తింటారు. అయితే, ఈ ఆకుల్లోనూ టేప్‌వార్మ్ ఉంటుంది. అయితే, దీనిని వండటానికి ముందు వేడి నీటితో శుభ్రం చేసుకోవాలి. బాగా ఉడికించాలి.

**మెదడులో పురుగు చేరితే వచ్చే సంకేతాలు**

1. ఆకస్మిక, నిరంతర తలనొప్పి. 2. వికారం, వాంతులు. 3. తీవ్రమైన ఇబ్బంది. 4. శరీరంపై నియంత్రణ కోల్పోవడం. ఇటువంటి సందర్భాలలో ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం.

# అనేక అనారోగ్యాలకు చక్కటి పరిష్కారం - మొలకెత్తిన మెంతులు



మెంతుల్లో ఆరోగ్యానికి మేలు చేసే సహజసిద్ధ ఔషధ గుణాలుంటాయి. అందుకే వాటి గురించి తెలిసిన వారంతా మెంతులను రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తింటారు. ఇలా తినడం వల్ల ముఖ్యంగా మోకాళ్లనొప్పులు త్వరగా రాకుండా ఉంటాయి. మెంతుల్లో ఉండే జిగురు నొప్పులు రాకుండా నివారిస్తుంది. ఇంకా మెంతుల్లో క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, కాపర్, పొటాషియం వంటి పోషకాలుంటాయి. మొలకెత్తిన మెంతులు తీసుకోవడం.

మొలకెత్తిన మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ లో ఉంచుతాయి. డయాబెటిక్ పేషంట్లు ప్రతిరోజూ ఉదయం మొలకెత్తిన మెంతులు తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది. మొలకెత్తిన మెంతులను డైరెక్ట్‌గా తినలేకపోతే సలాడ్‌లలో కలిపి తీసుకోవచ్చు.

మొలకెత్తిన మెంతులు కండరాలు, కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లను అందిస్తాయి. ముఖ్యంగా వీటిలో ఉండే గెలాక్టోమన్నన్ ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది.

మొలకెత్తిన మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఫ్రీ రాడికల్స్ ఏర్పడకుండా రక్షిస్తాయి.

అలాగే వీటిలో ఉండే ఫ్లేవనాయిడ్స్, అల్కలాయిడ్స్, టానిన్లు రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతాయి.

మొలకెత్తిన మెంతులను రోజూ తినడం వల్ల శరీరంలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ స్థాయిలు మెరుగుపడతాయి. వీటిలో ఉండే పొటాషియం హైపర్ టెన్షన్ ను కంట్రోల్‌లో ఉంచుతుంది.

ప్రతిరోజూ మొలకెత్తిన మెంతులను తినడం వల్ల గుండెపోటుకు గురయ్యే ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అసిడిటీ, విరేచనాలు, అజీర్తి వంటి సమస్యలను నివారిస్తాయి.

విశాఖ సమాచారమ్

ఆదివారం 06-08-2023

# తెలుగు వెలుగు

తెలుగు మాతృ భాష గా ఎవరికి వున్నదో, తెలుగు భాష ను ఎవరు ప్రేమిస్తున్నారో, తెలుగు గురించి ఎవరు తెలుసుకుందాము అనుకుంటున్నారో వారి కోసం కొన్ని విషయాలు.

1. తెలుగు భాష సుమారు క్రీ. పూ. 400 క్రితం నుండి వుంది.

2. 2012 లో తెలుగు లిపి ప్రపంచం లోనే రెండవ గొప్ప లిపిగా "%×త్వతీఅఖ్ఱశీఱఖ్శ్రీ ాశ్రీజూస్త్రుఎవ్ ాంంశీఎఱఖ్ఱశీఅ%" ద్వారా ఎన్నుకోబడినది.

మొదటి లిపిగ కొరియన్ భాష.

3. తెలుగు భాష మాట్లాడడం వల్ల మన శరీరం లో గల 72000 నాడులు వుత్తేజితమౌతాయని శాస్త్రం ద్వారా నిరూపితమైంది. మిగిలన భాష ల కన్న ఇది చాలా చాలా ఎక్కువ.

4. శ్రీలంక లో గల జిప్సీ తెగ ప్రజలు ఎక్కువగా తెలుగు మాట్లాడతారు.

5. మయన్మార్ లో చాలా మంది తెలుగు మాట్లాడతారు.

6. ఇటాలియన్ భాష లాగానే తెలుగు భాష లో కూడా పదాలు హల్లు శబ్దం తో అంతమౌతాయని 16 వ శతాబ్దంలో ఇటలీ కి చెందిన నికోలో డీ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. అందుకే తెలుగు భాషను " ఇటాలియన్ అఫ్ ద ఈస్ట్". అని అంటారు .

7. భారత దేశంలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య సుమారు 75 మిలియన్లు.

ఇది మన దేశంలో మూడవ స్థానాన్ని, ప్రపంచం లో 15 వ స్థానం ను పొందింది.

8. తెలుగు అనే పదం త్రిలింగ అనే పదం నుండి వచ్చినట్లు చెపుతారు. హిందూ పురాణాల ప్రకారం త్రిలింగక్షేత్రాలు నైజం ప్రాంతం లోని కాళేశ్వరం, రాయలసీమ లోని శ్రీశైలం, కోస్తా లోని భీమేశ్వరమ్ ల మధ్యలో వుండడం వలన ఈ పేరు వచ్చిందని అంటారు.

9. ప్రపంచ ఉత్తర ప్రాంతంలో తెలుగు భాష లో మాత్రమే ప్రతి పదం హల్లు శబ్దం తో పూర్తి అవుతుంది.

10. తెలుగు భాష లో వున్న అన్ని సామెతలు, నుడికారాలు ఇంకా ఏ భాష లోన లేవు.

11. తెలుగు భాష ను పూర్వం తెనుంగు, తెలుంగు అని వ్యవహరించేవారు.

12. భారతీయ భాషలలో తెలుగు అంత తీయనైన భాష మరి ఏదీ లేదని విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ అన్నారు.

13. 200 సం. ల క్రితం మొక్కలు నాటే పని కోసం సుమారు 400 మంది తెలుగు వారు మారిషస్ వెళ్ళారు. ప్రస్తుత మారిషస్ ప్రధాని వారి సంతతే.

14. రామాయణ మహభారతాలు లో దాదాపు 40 శ్లోకాలు కచిక పదాలతో కూడిన పద్యాలు వున్నాయి. ఈ విధంగా మరి ఏ భాష సాహిత్యం లో కూడా లేదు.

కచిక (palindrome words) పదాలు అనగా ఎటునుండి చదివిన వొకే రకంగా పలికేవి. ఉదాహరణకు వికటకవి, కిటికి, మందారదామం, మడమ వంటివి.

15. శ్రీకృష్ణ దేవరాయలు ఆముక్త మాల్యద అనే గ్రంథాన్ని తెలుగలో వ్రాసి, "దేశభాషలందు తెలుగు లెస్స" అని చెప్పి తెలుగు ను తన సామ్రాజ్యం లో అధికార భాష గా చేసాడు.

16. ఏకాక్షర పద్యాలు గల భాష తెలుగు మాత్రమే.

తెలుగు భాష ఔత్సాహికులకు కావలసినంత ఉత్సాహాన్ని, సృజనాత్మకత ను అందిస్తుంది అనడం లో ఏమాత్రం సందేహం లేదు.

పై విషయాలు అన్నీ వొక తమిళ వ్యక్తి ఆంగ్లం లో తెలియజేసిన విషయాల ను అనువదించారు. కానీ ఇది నిజం. ఇంత గొప్ప మన భాషను మన భవి తరాలవారికి సగర్వంగా అందించే బాధ్యత మన తరం పై వుంది. తెలుగు భాష ను చంపేసే తరం గా మనం వుండకూడదని నా భావన.

ఏ భాష ప్రజలైన వారి మాతృ భాషలోనే మాట్లాడతారు. అందుకు వారు గర్వపడతారు. కానీ అది ఏమి దౌర్భాగ్యం, ఎక్కడినుండి వచ్చిన దరిద్రమో గానీ మనం మాత్రం ఆంగ్ల భాష లో మాట్లాడడానికి ప్రాధాన్యత ఇస్తాం. అమ్మ, నాన్న, అత్త, మామ, అన్నయ్య, అక్క, తాత, మామ్మ, వంటి పదాలు పలకడానికి సిగ్గు పడుతున్నాం. కొన్నాళ్ళకు ఆపదాలు అంతరించిపోయే విధంగా మనం ప్రవర్తిస్తున్నాం. ఇకనుంచి అయినా తెలుగు భాష పై స్వాభిమానం పెంచుకుందాం. తెలుగు లో మాట్లాడుదాం.

ఆంగ్లభాష బతుకుతెరువు కోసం నేర్చుకోవాలి. అందుకోసం మన తెలుగు భాష ను బలిచేయనవసరం లేదు.

తెలుగు వాడిగా పుట్టడం గర్వంగా అనుభూతి పొందుదాం.

ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి చేరవేయండి.

# కాకినాడ లేఅవుట్‌లలో గృహ ప్రవేశాలకు రంగంసిద్ధం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా సామూహిక గృహప్రవేశాలకు సంబంధించి ఎంపిక చేసిన లేఔట్‌లలో మిగిలిన పనులన్నీటినీ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. హౌసింగ్ శాఖకు సంబంధించి లేఔట్ పనులు, గృహ నిర్మాణాలుబీ రీ సర్వే, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణబీ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ప్రభుత్వ శాశ్వత భవనాలు, జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, స్వామిత్వబీ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణ, వ్యవసాయ శాఖకు సంబంధించి పీఎం కిసాన్ కేవైసీ, సీసీఆర్సీ కార్డులు పంపిణీ, జగనన్న పాలవెల్లువ జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్రా, వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులు

వంటి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల గృహాలు నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రతి జిల్లాకు ఒక్కో లేఅవుట్ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టనున్నదన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాలో సామూహిక గృహప్రవేశాలకు సంబంధించి ఎంపిక చేసిన లేఔట్ లో గృహ నిర్మాణాలు, అంతర్గత రహదారులు, మురికి కాలువలు ఇతర మౌళిక సదుపాయాల కల్పన పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రానున్న ఆగస్టు 20 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డి, సీపీవో పి.త్రినాథ్, డీపీవో ఆర్.విక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్. విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్. సూర్యప్రకాశరావు, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్‌బీ ఏడి సర్వే బి.లక్ష్మి నారాయణ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# అరబ్ దేశంలో మక్కాయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తారా మసీదు కమిటి మరియు సభ్యులు యావన్మంది సాయంత్రం సమావేశమై మక్కా మసీదు యాత్ర పూర్తి చేసుకొని వచ్చిన రషీదా బేగం వైఫ్ ఆప్ సులేమాన్ మాస్టర్ మరియు రఫీ, సన్ ఆఫ్ సులేమాన్ మాస్టారు వారిరువు అరబ్ దేశంలోని మక్కా యాత్ర హజ్‌ను పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా వారిరువురికి ఘనంగా సభ్యులు యావన్మంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎ.రజాక్, మదీన్‌షా తదితరులు పాల్గొన్నారు.

# తానా ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



తానా ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. ఫౌండేషన్ చైర్మన్‌గా కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన బోస్టన్ ప్రవాసుడు వల్లేపల్లి శశికాంత్, కార్యదర్శిగా న్యూజెర్సీకి చెందిన విద్యాధర్ గారపాటి, సహాయ కోశాధికారిగా అట్లాంటాకు చెందిన గోగినేని కిరణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారి పదవికి ఖమ్మం జిల్లాకు చెందిన సామినేని రవి, మద్దినేని వినయ్ మధ్య ఎన్నిక నిర్వహించగా వినయ్‌కు 8 ఓట్లు, రవికి 6 ఓట్లు లభించాయి. దీంతో, వినయ్ మద్దినేని తానా ఫౌండేషన్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. తానా ఫౌండేషన్ కార్యక్రమాల విస్తృతిని పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ పేర్కొన్నారు.

# పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో హెచ్.జి.నెం.152, కూడ నాగేశ్వరరావు హోంగార్డు గా 1988 సం., నుండి విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేశారు. ఇతను పాడేరు, జి.మాడుగుల మరియు స్టీల్ ప్లాంట్ తదితర ప్రాంతాల్లో అంకితభావంతో విధులు నిర్వహించి అధికారులు మన్ననలు పొందారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు వేతనం రూ.3,88,370/- నగదు చెక్కును పదవీ విరమణ చేసిన హోంగార్డు కు ఎస్పీ అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి భవాని పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో 30 పోలీసు యాక్ట్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అనకాపల్లి, పరవాడ మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ల లలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున బహిరంగ సభలు, ఊరేగింపులు, పబ్లిక్ రోడ్ల నందు లేదా వీధుల్లో ఇతర మార్గాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ప్రకారం శిక్షార్హం కావున ఎవరైనా ముందస్తుగా సబ్ డివిజన్ అధికారుల అనుమతితో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలి.

# వైస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం.. పాల్గొన్న జడ్పీటీసీ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజయ్యపేట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు కు, బాలింతలకు, చిన్నారలకు కిట్టు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.జడ్పీటీసీ కానులమ్మ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన బాలింతలు, గర్భవతులు,చిన్నారులు కు సంపూర్ణ పోషణ అందిస్తూ, అక్కచెల్లమ్మల ఆరోగ్యాన్ని, బాలల భవిష్యత్తు ను బంగారు బాటను సీఎం జగన్మోహన్ రెడ్డి గారు కల్పించారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సీఎం జగన్ నిలిచారని అన్నారు. ప్రతి కుటుంబం కూడా ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని, దీనికి కారణం సీఎం జగన్ 2648 కిలోమీటర్లు పాదయాత్ర లో ప్రజలు కష్టాలను స్వయంగా తెలుసుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పీక్కి అప్పలనర్స ఎంపీటీసీ పీక్కి సత్తెయ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అమృత్‌భారత్ రైల్వేస్టేషన్‌గా పలాస

పలాస: ఖుర్దా డివిజన్ పరిధిలో అమృత్‌భారత్ రైల్వే స్టేషన్‌గా పలాసను ఎంపిక చేశారు. ఈ నెల 6న పలాస రైల్వేస్టేషన్ వద్ద రూ.23.85 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను కాశీబుగ్గ సీఐ జి.శ్రీనివాసరావు, రైల్వే సీఐ వెంకటరావు, ఆర్‌పీఎఫ్ సీఐ స్యాముల్ శుక్రవారం పరిశీలించారు. రైల్వేస్టేషన్ వద్ద అమృత్‌భారత్‌కు సంబంధించి స్టేషన్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రదర్శిస్తారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో పాటు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, రైల్వే ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# నేడు 18 రైల్వే స్టేషన్ లలో 453. 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆదివారం అమృత్ భారత్ పథకం కింద భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ పద్ధతిలో శంఖుస్థాపన చేస్తున్న సందర్భంలో మన రాష్ట్రంలో జరిగే కార్యక్రమాల్లో బిజెపి నేతలు , కార్యకర్తలు హాజరు కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ లో 18 రైల్వే స్టేషన్ లలో 453. 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపనలు రేపు జరుగుతున్నాయి.

కర్నూలు సిటీలో రైల్వేస్టేషన్ 42.6 కోట్లతోను, విజయనగరం 35.76 కోట్లు,తెనాలి లో 27.13 కోట్లు,తాడేపల్లిగూడెం 27.13 కోట్లు, అనకాపల్లిలో 27.1 కోట్లు, నిడదవోలు జంక్షన్ 27.1 కోట్లు, దువ్వాడ 26.31 కోట్లు, నరసాపురం 25.7 కోట్లు, రేపల్లె 25.5 కోట్లు, సింగరాయ కొండ లో 25.13 కోట్లు, పలాస 23.85 కోట్లు, భీమవరం 22.1 కోట్లు, కాకినాడ టౌన్ జంక్షన్ 21.1 కోట్లు, ఏలూరు 21.1 కోట్లు, పిడుగురాళ్ల 19.3 కోట్లు, తుని 19.13 కోట్లు, ఒంగోలు 19.1 కోట్లు, దొనకొండ లో 18.3 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు జరగనున్నాయి.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి ద్వారా ప్రయాణీకులకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి

ఇప్పటికే చాలా ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్ లు పూర్తి స్థాయి సౌకర్యాలతో కేంద్రప్రభుత్వం అభివృద్ధి చేయడం జరిగింది.

ఈమేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.



# జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఇంటికి ఐదు లక్షలు సబ్సిడీ ఇవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురంలో నిర్మించిన జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణతో కలిసి శనివారం ఆయన జగనన్న కాలనీలో వసతుల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీలో కాలువలు, తాగునీరు, రహదారి, కమ్యూనిటీ హాల్, పార్కు సౌకర్యం వెంటనే కల్పించాలన్నారు.

జగనన్న గృహాలకు ప్రభుత్వం ఇచ్చే 1.80 లక్షలు సరిపోక లబ్ధిదారులు అప్పులపాలవుతున్నారని అన్నారు. ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఖర్చవుతున్నట్లు లబ్ధిదారులు వాపోయారని తెలిపారు. ఇంటి నిర్మాణ ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు చొప్పున లబ్ధిదారునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# 32 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ డా॥సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో నగర పోలీసు అధికారులు, సిబ్బంది ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట, కోడి పందాలు వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి 5270/- రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

నగరంలో పలు ప్రాంతాలలో 32 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 72 మందిపై కేసులు నమోదు చేశారు.



నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 78 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 2815 కేసులు నమోదు చేశారు.

నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 274 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందో బస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో పెదగంట్యాడ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు వారి సమస్యలకై పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలు సామరస్య వాతావరణంలో జరిగే విధముగా పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగినది.

సి.పి ఆదేశాలతో నిర్విరామముగా పనిచేయు రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి సిబ్బందితో మూడు షిఫ్టులుగా నిర్వహించడం జరుగుతుంది. నగరంలోని తగరపువలస మరియు అగనంపూడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నగర భద్రతను మరింత పటిష్టం చేశారు.

# అర్ధరాత్రి ఆలయంలోకి దొంగలు




**గుంటూరు జిల్లా :** తెనాలిలోని వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయం. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వస్తుంటారు. అంతేకాదు తలనీలాలు సమర్పిస్తుంటారు. ఈ తలనీలాలను కొనుగోలు చేసిన వ్యక్తులు వాటిని ఆలయంలోని లాకర్లలో భద్రపరుచుకుంటారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే రాత్రి నలుగురు దొంగలు ఆలయంలోకి వచ్చి చేసిన పని మాత్రం ఆశ్చర్యానికి గురిచేసింది. ఏం జరిగిందంటే.. అర్థరాత్రి సమయంలో ఆలయ కేశ ఖండశాలలో శబ్దాలు వచ్చాయి.

వీటిని గమనించిన వాచ్మెన్ వెంటనే 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే సమయానికి కేశ ఖండన శాలలోని లాకర్ల వద్ద దొంగలు నలుగురు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించిన దొంగలు అప్రమత్తమై పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తాడు సహాయంతో కేశఖండనశాల పైకప్పు ఎక్కారు. దొంగలను పట్టుకునేందుకు కానిస్టేబుల్ రమేష్ కూడా పైకి ఎక్కాడు.

అయితే నవీన్ నీ పట్టుకొనే ప్రయత్నంలో దొంగ నవీన్ తోయటంతో కానిస్టేబుల్ రమేష్ 12అడుగుల పై నుంచి క్రింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. దుండగల్లో ఇరువురు పరారీ గాక మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దుండగులు జీవన్ తేజ్, సాయికుమార్, నవీన్ కాగ మరొకరు పేరు తెలియాల్సి ఉంది. గాయపడిన కానిస్టేబుల్ రమేష్ ని గుంటూరు లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి వైద్య సేవ లు అందిస్తున్నారు.

ఈ చోరి యత్నం తెనాలిలో కలకలం రేపింది. విలువైన కేశాలను దొంగలించే ప్రయత్నం చేయడం తెలుసుకున్న స్థానికులు ఆశ్చర్య పోతున్నారు. దొంగల్లో ఒకరు ఆలయంలో కూల్ డ్రింక్ షాపు నిర్వాహకుడి కుమారుడిగా గుర్తించారు. మొత్తం మీద ఈ ఘటన పట్టణంలో అలజడి రేపింది.

# ఎమ్మెల్యే మద్దతుతో ఎన్టీపీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ చొరవతో ఎన్టీపీసీ. సింహాద్రి కార్మికుల సమస్యలు పరిష్కారం గత రెండురోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమం శిబిరానికి విచ్చేసి కార్మికులను ఉద్దేశించి నేను మీకు అండగా ఉంటానని ఈరోజుతో సమస్య పరిష్కామవుతుంది అని హామీ ఇచ్చి ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే రేపటినుండి నేను కార్మికులతో కలసి ఎన్ టి పి సి గేటు వద్ద దర్నాలో పాల్గొంటానని చెప్పి అనంతరం సీజీఎం ని కలసి ఇదే విషయం తెలియజేశారు. అయితే యూనియన్ నాయకుల సమక్షంలో ఎన్టీపీసీ అధికారులు సుమారు 12 గంటల చర్చలు జరిపి ఎమ్మెల్యే చెప్పిన విధంగా శనివారం కార్మికుల సమస్యలను పరిగనలోనికి తీసుకొని డస్ట్ అల్లవెన్స్ ను రూ:2500/- కు పెంచడానికి అంగికరించి తక్షణమే అగ్రిమెంట్ సంతకం చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఇది కార్మికుల విజయమని ఎమ్మెల్యే అదీప్ తెలియచేశారు. భవిష్యత్తులో కూడా ఎన్టీపీసీ కార్మికులకు,యూనియన్ లకు అండగా ఉంటామని కార్మికుల న్యాయమైన హక్కుల సాధనకు పోరాటాలకు తనవంతు సహాయ సహకారాలు,పూర్తి మద్దత్తు వుంటాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమం పై ప్రజలు నుండి విశేష స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు మహారాణి పేట-2 సచివాలయం 1086299 గవరపేట, గొల వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 54 వార్డు కార్పొరేట్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ చల్లరజిని & ఈశ్వర్రావుతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని నాడు ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలో ప్రజల ఆర్థిక ఇబ్బందులను నేరుగా తీసుకున్నారని దానికి అనుగుణంగా నేడు విద్య, వైద్యం, ఉపాధి ప్రతి పేదవాడికి అందేవిధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.

రానున్న రోజుల్లో మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు రాయుడు శ్రీను, 54వార్డు నాయకులు చిరంజీవి, అచ్చుతరావు, వెంకటేష్, గౌరీ ప్రసాద్, రమణమ్మ, ప్రకాష్ రావు, రాధకృష్ణ, హరినాథ్ రెడ్డి, శ్రీను, రమేష్, నాగరాజు, లాయర్ ప్రసాద్, చెంగలశ్రీను, దత్తు,రాజు నూకరాజు, అప్పారావు, మోహన్, సన్యాసి రావు, సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, హరిపట్నాయక్, మరియు జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పోషణ కిట్ల పంపిణి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో కవగుంట, గుడ్డిప, గ్రామాల అంగనవాడి కేంద్రాలలో శనివారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ఆయా గ్రామాల సర్పంచులు దానరి సూర్యకుమారి వరహాలు, గుమ్మాల గణేష్ , చినపాచిల అంగన్వాడీ కేంద్రంలో రావికమతం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ రెండు రోజుల క్రితమే ప్రారంభించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే వారికి పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. తల్లి, బిడ్డ, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అర లీటరు వంటనూనె, రెండు కేజీల మల్టీ గ్రైన్ ఆటా, అరకేజీ బెల్లం, 1/2 కేజీ సెనగ అచ్చులు, 1/2 కేజీ ఎండు ఖర్జూరం, 25 గుడ్లు, మూడు కేజీలు బియ్యం, కేజీ పప్పు, 5 లీటర్లు పాలు, కేజీ రాగి పిండి మొదలగు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నడిపించాలని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కరోనా ప్రభావంతో రెండు ఏళ్ల పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ దానిని పూర్తిగా ఎదుర్కొని కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వీరికి పోషక ఆహారాన్ని అందించడం ఎంతో ఆనందదాయ కమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, జి. వెం కటలక్ష్మి, శ్రీను రాజేశ్వరి, చల్లయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పాడి పశువుల ఉచిత టీకా కార్యక్రమం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో పాడిపశువుల ఉచిత టీకా కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుమ్మాల శంకర్రావు తెలిపారు. మండలంలో గుడివాడ పంచాయతీ శివారు పిల్లవానిపాలెం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువు టీకా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శంకర్రావు, చోడవరం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చిన్నం నాయుడు, పాడి పశువులకు ముద్ద చర్మ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులలో లంపి స్కిన్ వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా పాడి పశువులకు ప్రాణాంతకమైన ముద్ద చర్మ వ్యాధి ( లంపి స్కిన్) రాకుండా ఉచితంగా నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ప్రాణాంతకమైన వ్యాధి నివారణ కొరకు ఈ టీకాలు ముందస్తు చర్యగా వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత పశు టీకా కార్యక్రమం రైతులకు ఎంతో మేలును కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చోడవరం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. చిన్నం నాయుడు మాట్లాడుతూ పశువులలో తీవ్ర జ్వరం, శరీరంపై వివిధ భాగాల్లో బొబ్బలు, ముక్కు నోటి నుండి స్రావాలు మొదలగు లక్షణాలతో పశువులు కనిపించినట్లయితే వెంటనే సమీపంలో పశు వైద్యశాల కు సమాచారం అందించాలని తెలిపారు. ఈనెల ఆఖరు నాటికి మండలంలో 6, వేల పశువులకు ఈ టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు.

ఇటువంటి వ్యాధి సోకిన పశువులు నుండి వేరే పశువులకు జోరీగ ల ద్వారా వ్యాపిస్తున్న కారణంగా రైతులు తగిన జాగ్రత్తలు, పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ టీకా ప్రాణాంతకమైన వ్యాధిని రాకుండా నివారించేందుకు ఇది ఎంతగానో పనిచేస్తుందన్నారు. ఈ టీకాలు వేసుకొని ముద్ద చర్మ వ్యాధి బారిన పడకుండా పశువులను సంరక్షించుకొనేలా రైతులు అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తట్టబంద పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావు , కొత్త కోట పశువైద్యాధికారి డాక్టర్ బాల తేజ , నాగేశ్వరరావు, వాసు, రైతులు మరియు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బిల్లుపై ప్రభుత్వాన్ని వివరణ కోరిన గవర్నర్



**హైదరాబాద్:** టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు సంబంధించిన బిల్లు విషయంలో గవర్నర్ తమిళిసై సందేహాలు వ్యక్తం చేశారు.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి గవర్నర్ లేఖ రాశారు. ఆర్టీసీ బిల్లులోని ఐదు అంశాలపై గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఆర్టీసీలో కేంద్ర గ్రాంట్లు, లోన్లు గురించి వివరాలు లేవని గవర్నర్ తెలిపారు. విభజన చట్టం ప్రకారం ఆర్టీసీ స్థితిని మార్చడంపై వివరాలు బిల్లులో లేవని గవర్నర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అయితే ఆర్టీసీ బిల్లును ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ముసాయిదాను గవర్నర్ కు పంపగా ఇప్పటి వరకు అనుమతి రాని విషయం తెలిసిందే.

# ఈ నెల 8 న పాడేరు లో మినీ జాబ్ మేళా

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డాప్ సంయుక్త ఆధ్వర్యం లో GMR పాలిటెక్నిక్ కాలేజీ ,పాడేరు నందు ఈనెల 8వ తేదీన (మంగళవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 2 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జి. ప్రశాంత్ కుమార్,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,జి ప్రశాంత్ కుమార్ తెలిపారు ఈ మినీ మేళాలో "అపోలో ఫార్మసీ,అపోలో టైర్స్ ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయి.అన్నారు,

కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,, మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు . ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జి. ప్రశాంత్ కుమార్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, తెలిపారు.

# పుంగనూరు సంఘటనకు తెదేపా నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ వన్ తీసుకువచ్చి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను రోడ్ షో బహిరంగ సభలను నిలువరించడానికి పెట్టిన జీవోను హైకోర్టు కొట్టి వేసినప్పటికీ పుంగనూరు సంఘటనపై మరలా పోలీసులు 30 యాక్ట్ తీసుకొచ్చి రాజకీయ పార్టీలు ధర్నాలు ఊరేగింపులు సభలు నిర్వహించకుండా ప్రతి నియోజకవర్గంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంపై శనివారం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ నిన్న పుంగనూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పర్యటనలో భాగంగా తంబళ్లపల్లి పుంగనూరు మీదుగా వెళుతున్న సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి సోదరుడు తంబళ్లపల్లి శాసనసభ్యులు చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవాలని ముందు ప్రణాళికా ప్రకారం ఆరు మండలాల నుండి వైసిపి కార్యకర్తలను గుండాలను రప్పించుకొని నల్లజెండాలతో నిరసన తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రాళ్ల దాడి చేసి పోలీసులతో లాటి చార్జీ చేయించారని అన్నారు సెక్యూరిటీ కమాండోలు అడ్డంగా బ్యాగులు పెట్టి చంద్రబాబును రాళ్ల దాడి నుండి కమెండోలు రక్షించారని వీడియో విజువల్స్ ద్వారా స్పష్టంగా కనబడుతున్న మంత్రి రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి రాయలసీమ డిఐజి అమ్మిరెడ్డి తెలుగుదేశం శ్రేణులు వల్లే ఇటువంటి సంఘటన జరిగిందని చెప్పడం వైసిపి ప్రభుత్వానికి ఊడిగం చేసినట్లుగా ఉందని విమర్శించారు. పులివెందుల లాంటి నియోజవర్గంలో ప్రశాంతంగా చంద్రబాబు పర్యటన సాగిందని అటువంటిది పుంగనూరు తంబళ్లపల్లిలో కావాలనే చంద్రబాబు పర్యటన అడ్డుకోవాలని వైసిపి నాయకులు ఈ విధంగా వ్యవహరించారన్నారు . రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుండటం వలన ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని ఉద్దేశంతో పోలీస్ యాక్ట్ 30న తీసుకొచ్చి మరలా కోర్టులు ముందు దోషిగా నిలబడడానికి మరొకసారి జగన్ రెడ్డి సిద్ధపడుతున్నారని జగన్ రెడ్డి పోలీసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి చేసే ప్రయత్నంలా కనబడుతుందని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, దాడి జగన్ ,ఆళ్ల రామచంద్రరావు సాలాపు నాయుడు, అండిబోయిన శేషు, వేగి వెంకటరావు, కర్రి మల్లేశ్వరరావు, బొడ్డేడ శ్రీను, ఆళ్ల జగన్ ,ఆకుల నానాజీ, పెంటకోట శివరాం ,వానపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యవిద్య సీట్లపై విరుచుకుపడ్డ లక్ష్మణ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైద్య విద్యను వ్యాపార దృష్టితో చూడడం తగదని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను వ్యాపార కేంద్రాలుగా మార్చే విధంగా జీవో నెం:107, 108 తీసుకొచ్చిందని మెడికల్ సీట్ల భర్తీ విషయంలో వ్యాపారానికి తెరతీసిందని విమర్శించారు.

మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి, వాటిలో 50శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎస్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. కేవలం 25శాతం సీట్లకు మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారికి వైద్య విద్యను అందని ద్రాక్ష చేయడమే సీఎం జగన్మోహన్రెడ్డి లక్ష్యమా? నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించడం మెడికల్ సీట్ల అమ్మకానికేనా? కేవలం డబ్బున్న వారికే వైద్య విద్య అందిస్తారా? విద్యారంగంలో విప్లవాత్మక మార్పులుచేయడమంటే వ్యాపార దృక్కోణమేనా? హెల్త్ యూనివర్సిటీకి ఎన్. టి ఆర్ పేరుని తీసేసి వై. ఎస్ ఆర్ పేరు పెట్టింది వైద్య విద్యకు వ్యాపార పరం చేయడానికేనా? అని లక్ష్మణ ప్రశ్నించారు.

# వెంకన్న క్షేత్రానికి భక్తులు తాకిడి

### విజయవంతంగా నిత్యాన్నదానం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి -మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. అధిక శ్రావణమాసం శనివారం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా కాకినాడ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చారు. భక్తుల గోవింద నామస్మరనతో ఆలయం మార్మోగింది. టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నెల నుంచి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పర్యవేక్షణలో ప్రతి శనివారం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాన్ని విశేషంగా అందజేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నాడు దాదాపుగా 800 మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ముఖ్యంగా పిల్లలు వృద్ధులు కూడా ప్రతి శనివారం మధ్యాహ్నం అన్న ప్రసాదం ఇవ్వడం వల్ల ఎంత సంతృప్తి చెందుతున్నారు. అంతకుముందు కొండపై ఉన్న స్వామివారి నిజరూపానికి, అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయ దేవరులతో కూడిన స్వామివారి ఉత్సవమూర్తులను పుష్పమాలలు, పట్టు పీతాంబరాలతో అలంకరించి ,ధూప,దీప నైవేద్యాలు, నీరాజన మంత్రపుష్పాలు, బాల భోగ, రాజ భోగ నివేదనలు చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడితో ఆలయం కళకళలాడింది. ఇందులో ఆలయ అర్చకులు, సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని చలో ఢిల్లీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలవరం ప్రాజెక్ట్ వల్ల ముంపుకి గురవుతున్న ఆదివాసీ,గిరిజనులకు నష్టపరిహారం చెల్లించాలని, RR ప్యాకేజీ ఇవ్వాలని, ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతూ సీపీఎం పార్టీ అధ్వర్యంలో 400కిలో మీటర్ల మహా పాదయాత్ర జరిగింది. బిజెపి ప్రభుత్వం గిరిజనుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నరు. బిజెపి అనుసరిస్తున్న ఈ విధానాలపై ఈనెల 7వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా జరుగుతుంది.. ఈ ధర్నాకు ఈరోజు సమతా ఎక్ప్రెస్ కు 150 మంది బయలు దేరారు.ఈరోజు రైల్వే స్టేషన్ వద్ద సీపీఎం రాష్ట్ర నాయకులు ch.నరసింగరావు, విశాఖజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు Rksv. కుమార్, జి.అప్పలరాజు,నూకరాజు,సూరీడు,సింహాచలం తదితరులు ఢిల్లీ వెళ్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు పట్ల బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎక్కడైనా ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే వారికి ప్రత్యామ్నాయం పునరావాసం చూపించిన తర్వాతనే ప్రాజెక్టు పూర్తి చేస్తారని కానీ పోలవరం మాత్రం అలా చేయలేదని లక్ష మంది గిరిజనులు ఈ ముంపుకు గురవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించట్లేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గిరిజనులందరూ ముంపుకు గురైతే వారికి సహాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం చెందాయని విమర్శించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఒక బిస్కెట్ ప్యాకెట్ ఒక పాల ప్యాకెట్లు 1/2 కేజీ ఉల్లిపాయలు ఇచ్చి దీనితోనే బ్రతికేయండి అని చెప్పా ర న్నారు. కావున పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో పోలవరం నిర్వాసితులకి న్యాయం చేయాలని పెద్ద

# గిరిజన రైతులకు సిరులు కురిపిస్తున్న గిరిజన కాఫీ

## ఈనెల 8 వ తేదీన కాఫీ మొక్కలు నాటుటకు శ్రీకారం

## 16 వేల ఎకరాల్లో 2.20 లక్షల కాఫీ మొక్కలు పెంపకం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కాఫీ ప్రియులకు ఓ మంచి కాఫీ తియ్యని అనుభూతిని కలిగిస్తుంది. ఐటిడిఏ అధ్వర్యంలో ఏజెన్సీలో సాగు చేస్తున్న కాఫీ గిరిజన రైతులకు సిరులు కురిపిస్తోంది. గిరిజన కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలుస్తోంది. ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల్లో కాఫీ తోటలు విస్తరించి ఉన్నాయి. ఐటిడిఏ తోడ్పాటుతో సాగు చేస్తున్న గిరిజన రైతులకు అంతర్జాతీయంగా ఎన్నోపురస్కారాలు అందుకున్న గిరిజన కాఫీ కోట్ల ఆదాయాన్ని తెచ్చి పెడుతోంది. విశిష్టత కలిగిన గిరిజన కాఫీ సాగులో . ఐటిడిఏ కీలక పాత్ర పోషిస్తూ ప్రతి ఏటా ఏజెన్సీలో కాఫీని విస్త రిస్తున్నారు..

**ఈ ఏడాది మరో 16 వేల ఎకరాల్లో కాఫీ విస్తరణ**

2015 - 16 ఆర్థిక సంవత్సరంలో ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాల్లో రూ.516 కోట్లతో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరణకు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం 15 వేల ఎకరాల్లో కాఫీ సాగును పెంచుకుంటూ వస్తున్నారు. ఇప్పటి 84 వేల ఎకరాల్లో కాఫీని విస్తరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మరో 16 వేల ఎకరాల్లో కాఫీ మొక్కలు వేయడానికి ఐటిడి ఏ శ్రీకారం చుట్టింది. ఈనెల 8 వతేదీన ఏజెన్సీ 11 మండలాల్లో 2. 20 కోట్ల కాఫీ మొక్కలు పెద్ద ఎత్తున గిరిజన రైతులకు పంపిణీ చేయడం, మొక్కలు. నాటే పనులు చేపడుతున్నారు.

**మండలాల వారిగా కాఫీ మొక్కలు పంపిణీ.**

అనంతగిరి మండలంలో 115 గ్రామాల్లో 812 మంది రైతులు 1000 ఎకరాలు, అరకు వ్యాలీ మండలం 134 గానలో 982 మంది రైతులు 1000 ఎకరాలు, డుంబ్రిగుడ 153 గ్రామాలు 982 మంది రైతులు 1000 ఎకరాలు, హుకుంపేట మండలం 152 గ్రామాలు 1000 మంది రైతులు 1000 ఎకరాలు, పెదబయలు మండలం 137. గ్రామాలు 1089 మంది రైతులు 1000 ఎకరాలు, ముంచంగిపుట్టు మండలం 150 గ్రామాలు 1167 మంది రైతులు 1000 ఎకరాలు పాడేరు మండలం 119 గ్రామాలు 1410 మంది రైతులు 1500 ఎకరాలు, జి. మాడుగుల మండలం 155 గ్రామాలు 1888 మంది రైతులు 2000 ఎకరాలు, చింతపల్లి మండలం 162 గ్రామాలు 2844 మంది రైతులు 3000 ఎకరాలు, జి. కె. వీధి మండలం 129 గ్రామాలు 1491 మంది రైతులు 2000 ఎకరాలు, కొయ్యూరు మండలం 29 గ్రామాలు 840 మంది రైతులు 1500 ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంపకం చేపడతున్నారు.

అదే విధంగా 12,999 ఎకరాల పాత కాఫీ తోటల్లో పాత కాఫీ తోటలు: పునరుద్ధరణ, మరో 15 వేల ఎకరాల్లో గ్యాస్ ఫిల్లింగ్ చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

రూ.7.70 కోట్ల వ్యయం రెండు ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్లు నిర్మాణాలు చేపడుతున్నాము. జి.మాడుగుల మండలంలో రూ.3కోట్ల 85 లక్షల 16 వేలు, జి.కె. వీధి మండలంలో రూ.3 కోట్ల 85 లక్షల 15 వేలతో ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్లు నిర్మిస్తున్నాము. కాఫీ రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడానికి నిరంతరం కృషి. చేస్తున్నాము.అని వి. అభిషేక్, ప్రాజెక్టు అధికారి, ఐటిడి ఏ, పాడేరు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా సంబరాలు

చెయ్యడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుండి కలెక్టర్ డా ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ సరికొత్త రికార్డ్.. 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ

పునరాభివృద్ధి చేయనున్నారు. ఈ పని మొత్తం వ్యయం 24,470 కోట్లకు పైగా ఉంటుంది. ఈ నిధులతో ఈ స్టేషన్లను స్మార్ట్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ రైల్వే స్టేషన్లను సిటీ సెంటర్‌లో అభివృద్ధి చేయనున్నారు. అందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. ఈ రైల్వే స్టేషన్లను నగర అభివృద్ధికి సాధనంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**ఏ రాష్ట్రంలో ఎన్ని రైల్వే స్టేషన్లు ఉన్నాయి?..**

దేశంలోని 508 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయనున్నారు. ఇందులో 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో 55, బీహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్, తెలంగాణలో 21, జార?ండ్‌లో 20 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 18, హర్యానాలో 18. ఇందులో కర్ణాటకలోని 13-15 రైల్వే స్టేషన్లు ఉన్నాయి.

**ఎన్నో సౌకర్యాలు..**

రైల్వే స్టేషన్ల ఆధునీకరణపై మరింత దృష్టి సారిస్తున్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు రైల్వే స్టేషన్‌లో రూఫ్ ప్లాజాను నిర్మించనున్నారు. ఇందులో వెయిటింగ్ ఏరియా, లోకల్ ప్రొడక్ట్, ఫుడ్ కోర్ట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, ఇతర వస్తువుల కోసం షాపింగ్ ఉన్నాయి.

**నగరాలు అభివృద్ధి చెందుతాయి..**

ఈ ఆధునిక రైల్వే స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు ఉంటాయి. ఇది కోర్గో సేవలు, హెూటలింగ్, పర్యాటక ప్రాంతాలను అనుసంధానించే లింక్ అవుతుంది. అలాగే ఆ నగరంలోని ప్రత్యేక ఆహారం, వస్తువులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతాయి.

### మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం

యూకే ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ వారంలో ఆ కొత్త వేరియంట్‌కి సంబంధించి..సుమారు నాలుగువేల కేసు వచ్చాయిని చెప్పారు.

ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ కొత్త వేరియంట్‌కి జులై 31న "ఎరిస్" అనే పేరుతో వేరియంట్‌గా వర్గీకరించారు. తొలిసారిగా జూలై 3, 2023న దీని తాలుకా కేసులను గుర్తించారు. అది కాస్త నెమ్మదిగగా పెరగడంతో ఆరోగ్య అధికారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు ఆస్పత్రిలో చేరే రేటు పెరుగుతున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే ఆస్పత్రిలో చేరే పరిస్థితులు తక్కువుగానే ఉన్నాయని, అలాగే ఐసీయూలో అడ్మిట్ అవుతున్న కేసులు పెద్దగా పెరగలేదని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ(యూకేహెచ్ఎస్ఏ) పేర్కొంది.

ఏది ఏమైనా ఈ మహమ్మారీ కేసులు పెరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు ఇయూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ హెడ్ డాక్టర్ మేరి రామ్‌సే. ప్రజలంతా ఈ వైరసల బారిన పడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, అలానే శ్వాసకోస సంబంధ సమస్యలు ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచించారు.

ఇదిలా ఉండగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సైతం ఈ కొత్త వేరింట్ కేసులను ట్రాక్ చేయడం ప్రారంభించింది.

ఈ మేరకు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ..ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సిన్‌లు, సంరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండటమేగాక తమ రక్షణను వదులుకోవద్దని చెప్పారు. కాగా యూకేలో నెమ్మదిగా పెరుగుతున్న ఈ కొత్త వేరియంట్ కేసులపై నిపుణలు, అధికారలు పరిశోధనలు చేయడం ప్రారంభించారు. అదే సమయంలో ప్రజలు ఈ మహమ్మారి వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గట్టిగా హెచ్చరించారు అధికారులు.

### టీటీడీ నూతన చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి

ఇప్పుడు ఆయన కుమారుడు వైఎస్ జగన్ సీఎం ఉండగా రెండో సారి టీటీడీ చైర్మన్ పదవిని చేపట్టబోతున్నారు. ఇప్పటి వరకు టీటీడీ చైర్మన్ రేసులో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్లు కూడా వినిపించాయి. చివరకు భూమనకు పదవి వరించింది.

### రీ సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించండి

రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, సాలూరు, బొబ్బిలి, పార్వతిపురం, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్లు, అడ్మిన్ మరియు ప్రణాళిక కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### తల్లిని వేధిస్తున్నాడని బాబాయిని చంపిన అబ్బాయి- లొంగుబాటు

వేధించడం వల్ల లోవరాజు భరించలేక ఎప్పటినుంచో ఓర్చుకుంటూ వచ్చాడు. పగ పెంచుకొని అతని చంపాలనే ఉద్దేశంతో ఉన్నాడు. అయితే.. బాలరాజు ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పాటు మళ్లీ తిట్టడం, గొడవ పడడంతో లావరాజు కోపం కట్టలు తెంచుకుంది. తన వద్ద ఉన్న కత్తితో బాలరాజు మెడ, ఛాతి పై దాడి చేశాడు లోవరాజు. చిన్నాన్నాను చంపేసాడు.

**చిన్నాన్న శవాన్ని అక్కడే పాతిపెట్టాడు..**

హత్య చేసాక గ్రామంలో తెలిసి పోతుందన్న భయంతో.. ఆ మృత దేహాన్ని అక్కడే పూడ్చి పెట్టాడు. పొలానికి సమీపంలో గోయి తీసి పాతి పెట్టాడు. తరువాత ఇంటికి వచ్చిన లోవరాజు.. భయంతో ఉక్కిరిబిక్కిరైయ్యాడు. ఆ తరువాత తానే వీఆర్వో ఎదుట లొంగిపోయాడు. ఆ తరువాత పూడ్చి పెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్ మార్తం నిర్వహహీంచ్చారు. లోవరాజును అరెస్ట్ చేసామని అన్నారు సిఐ రమేష్.

### పర్యాటకులను ఆకర్షించేందుకు బీచ్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

రెండు, మూడు ప్రాంతాలలో ప్రైవేట్ బీచ్ లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. అదే విదంగా టూరిజం యాఫ్ మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు.

సమాచార కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని టూరిజం రీజనల్ డైరక్టర్ శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

శాసన సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాలలో జల క్రీడలను అనువైన ప్రదేశాలలో ఏర్పాటు చేస్తే పర్యాటకులు మరింత ఆనందాన్ని పొందుతారన్నారు.

ఈ కార్యక్రమంలో జి.వి.ఎం .సి కమిషనర్ సి.ఎం .సాయికాంత వర్మ, డి ఎఫ్ ఓ అనంత శంకర్, జిల్లా పంచాయితీ అధికారి వివిద హెూటల్స్ యజమానులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు ధర్మశ్రీ శంకుస్థాపన




రావికమతం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం గంధవరం నుంచి రోలుగుంట వరకు బి.ఎస్. రోడ్ పూర్తిస్థాయి నిర్మాణం కొరకు పనులను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం దర్మశ్రి అన్నారు.మండల కేంద్రం అర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా డ్రైన్ ,సీసీ రోడ్డు పనులను ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా దర్మశ్రీ మాట్లాడుతూ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ద్వారా బి.యన్ రోడ్డు జీవో ఎంఎస్ నెంబరు 183, 184 ద్వార గతంలో ఎన్ డి పి ద్వారా గంధవరం నుంచి రోలుగుంట వరకు 120 కోట్లు రూపాయలకు ఎస్టిమేట్ వేసి శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు .అయితే రావికమతం, వడ్డాది , నర్సీపట్నం ,కొత్తకోట, మేడివాడ, బంగారు మెట్ట, గోవాడ ,దొండపూడి, వెంకన్నపాలెం, చోడవరం, గాంధీ గ్రామం, ఎన్డిపిలో నుంచి తప్పించడం జరిగిందన్నారు. అయితే చోడవరం, నరసయ్య పేట, విజయరామరాజుపేట గాంధీ గ్రామాలను ఎం డి పి లిమిట్స్ లో చేర్చగా వడ్డాది, వెంకన్నపాలెం, రావి కమతం, రోలుగుంట, మేడివాడ గ్రామాల లిమిట్స్ ఎన్డిపిలో లేకపోవడంతో మరల తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా జీవో ఎంఎస్ నెంబరు 123 ,184 ప్రకారం ఆయా గ్రామాలకు కూడా శాంక్షన్ తేవడం జరిగిందని ఆయన తెలిపారు. బంగారు మెట్టలో ఒక పార్టు, అలాగే రావికమతం కిలోమీటర్నర డ్రైన్ కం, vs సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఆర్ అండ్ బి ప్రత్యేక నిధుల నుంచి రెండు కోట్లు మంజూరు తీసుకురావడం జరిగింది అన్నారు .ఒక ప్రక్క కాలువ , సీసీ రోడ్డు పూర్తి చేసి తదుపరి 2వ పక్క డ్రైన్ సి సి రోడ్డు పూర్తి చేయాలని అయన తెలిపారు .అలాగే ఈ రహదారి గుండా అక్రమ రవాణాలు, గ్రానైట్ క్వారీ లారీలు మొదలగునవి తోటకూరపాలెం, రావికమతం, కింతలకి వెళ్లే రోడ్డు మీదుగా అధిక బరువు తో నడవడం వలన రోడ్లు పూర్తిగా గుంతలు పడి పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది అన్నారు .అయితే వీటన్నిటిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నిధులకు సంబంధించి వెంటనే టెండర్ పిలిపించి కొత్త కాంట్రాక్టర్ ద్వారా ఈ పనులను పూర్తి చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మండల పార్టీ అధ్య క్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, తాసిల్దార్ ఉమామహేశ్వరరావు, ఆర్అండ్‌బి ఏఈ ,వర్క్ ఇన్స్పెక్టర్ ,ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో అనకాపల్లి, పరవాడ మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ల లలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున బహిరంగ సభలు, ఊరేగింపులు, పబ్లిక్ రోడ్ల నందు లేదా వీధుల్లో ఇతర మార్గాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ప్రకారం శిక్షార్హం కావున ఎవరైనా ముందస్తుగా సబ్ డివిజన్ అధికారుల అనుమతితో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలి.


క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385




# జీవీఎల్‌కు ఆర్ఎంపీల కృతజ్ఞతలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్‌కి ఆర్ఎంపి ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జోషి కృతజ్ఞతలులి. గత కొద్ది రోజుల క్రితం ఎంపీ, రాజ్యసభ సభ్యులు. జివిఎల్ నరసింహారావును కలిసిన రాష్ట్ర ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర అధ్యక్షులు. జంగం జోషి, జోనల్ కార్యవర్గం వారి సమస్యలు కేంద్రకు దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి పత్రం ఇచ్చిన విషయం అందరికీ విధితమే. నేషనల్ మెడికల్ కౌన్సిల్ 32వ అంశము సీ లో పొందుపరిచిన మెడికల్ హెల్త్ ప్రొవైడర్స్ గా శిక్షణ ఇచ్చి, వీరిని కూడా రాష్ట్రంలో విలేజి వైద్య కేంద్రాలలో అవకాశాలు కల్పించాలని ఆర్ఎంపీల విజ్ఞప్తిని ఎంపీ కేంద్ర ఆరోగ్య మంత్రివర్యులకు మరియు ఎన్ ఎం సి సంస్థకు తెలియపరచినట్లు, తెలిపినందుకు రాష్ట్ర సంఘాల తరపున ఆర్ఎంపీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఆర్ఎంపీ సంఘ గౌరవ అధ్యక్షులు మమ్మల్ని తిరుపతిరావు, జోనల్ నాయకులు పి .కనకారావు, సలహాదారులు కోనా ప్రకాష్, ఎంపీ దృష్టికి తీసుకువెళ్లడంలో సహకరించిన చుక్కాకుల రాంబాబు, కొప్పల రామ్ కుమార్ మరియు ఆర్ఎంపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776